మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in
సంపుటి : 8
సంచిక : 222
పేజీలు : 4
బుధవారం 11.03.2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం
సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం
ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

## సంక్షోభం నుంచి భారత్
# గట్టెక్కగలదా..?



## యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే... చమురు సప్లైలకు తీవ్ర అంతరాయం

**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో:**
అమెరికా – ఇజ్రాయెల్‌లతో యుద్ధంలో ఉన్న ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేసిన ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఎల్‌పీజీ వంటగ్యాస్ డెలివరీల వ్యవధిని పెంచేశారు. మార్చి 7 నుంచి ఇప్పటివరకు గృహ వినియోగ సిలిండర్ ధర సగటున రూ.60 పెరిగింది. వాణిజ్య సిలిండర్ ధరను రూ.115 వరకు పెంచారు. యుద్ధం కనుక దీర్ఘకాలంపాటు కొనసాగితే, ఎల్?పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దేశీయ ఇంధన మార్కెట్?ను కాపాడడానికి మంగళవారం నిత్యావసర వస్తువుల చట్టం (ఈసీ యాక్ట్?)ను అమల్లోకి తెచ్చింది. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్?పీజీ ఉత్పత్తిని పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ లాంటివి జరగకుండా గృహ వినియోగదారులకు 100 శాతం వంట గ్యాస్? సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వాహనదారులకు సీఎన్?జీ కూడా నిరంతరం సరఫరా అయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. ఇక కమర్షియల్ ఎల్?పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ఇప్పటికే ఇబ్బందులు మొదలయ్యాయి. అందుకే హోటల్? అసోషియేషన్లు, రెస్టరాంట్లు తమ వ్యాపారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, గ్యాస్? సరఫరా జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మరి దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రేట్లు భారీగా పెరిగాయి. త్వరలోనే పెట్రోలు, డీజిల్ ధరలనూ పెంచుతారని అంటున్నారు. మన దేశం వినియోగించే ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీలలో దాదాపు 85 నుంచి 89 శాతం విదేశాల నుంచే వస్తోంది. భారత్ ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వీటిని కొనుగోలు చేస్తుంటుంది. ఆ దేశాల నుంచి హోర్మూజ్ జలసంధి మీదుగా భారత్‌లోని ఓడరేవులకు ఇంధన వనరులు చేరుతాయి. ఇప్పుడు ఏర్పడిన హోర్మూజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా? ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ వార్ నెలల తరబడి కొనసాగితే భారత్ పరిస్థితేంటి? ఎన్ని నెలలకు సరిపడా ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ నిల్వలు భారత్ దగ్గరున్నాయి? పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్ ఇంధన ధరలపై పడుతుందా? అనే అంశాలపై ఇంధన రంగ నిపుణుల విశ్లేషణను ఈ కథనంలో తెలుసుకుందాం.

### హర్మూజ్ ఎఫెక్ట్ - ఇరాన్ ప్లాన్

హర్మూజ్ జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. ఇది పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అరేబియా సముద్రంతో కనెక్ట్ చేస్తుంది. అందుకే ఇది అత్యంత వ్యూహాత్మక సముద్ర మార్గం. సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ), కువైట్ వంటి దేశాలకు చెందిన ముడి చమురు, సహజ వాయువు హర్మూజ్ జలసంధి మీదుగానే ప్రపంచ దేశాలకు సప్లై అవుతుంది. ఇప్పుడు ఈ మార్గం మీదుగా ఆయిల్ ట్యాంకర్లు, నౌకలను ఇరాన్ ఆర్మీ వెళ్లనివ్వడం లేదు. తద్వారా అరబ్ దేశాలకు ఆరో ప్రాణమైన చమురు వ్యాపారాన్ని దెబ్బతీసి, తనపై దాడులు చేస్తున్న అమెరికాపై ఒత్తిడిని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. కానీ ఈ పరిణామం ప్రభావం ఇంధన వనరుల కోసం అరబ్ దేశాలపైనే ఆధారపడిన భారత్ లాంటి దేశాలపైనా పడుతోంది.

### ఈ యుద్ధం ఎక్కువ కాలం కొనసాగదు: ఎంకే సురానా

"ప్రస్తుతానికి మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగానే ఉంది. కానీ ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ సైనిక ఉద్రిక్తతలు ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశాలు లేవు. ఎందుకంటే ప్రపంచం అంతపెద్ద అంతరాయాన్ని ఎక్కువ కాలం పాటు భరించలేదు. చమురు వాణిజ్యం కుదేలు అవుతున్నందున అరబ్ దేశాలు దౌత్యపరమైన మార్గాల్లో ఈ యుద్ధాన్ని ఆపే దిశగా అడుగులు వేయొచ్చు. అయితే ఈ యుద్ధం ఆగ్గ వరకు చమురు సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు ఎంత సమర్ధంగా ఎదుర్కొంటాయి అనేది కీలకమైన అంశం. పశ్చిమాసియా నుంచి ముడి చమురు సప్లైలో ఏర్పడిన అంతరాయాలు ఇప్పటికే మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రతిరోజు 20 మిలియన్ టన్నుల చమురు సప్లై జరిగేది. ఇప్పుడది ఆగిపోయింది" అని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మాజీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకే సురానా విశ్లేషించారు.

### ఇలాంటి సంక్షోభాల్లో రెండు అతిపెద్ద నష్టాలు

"ఇలాంటి సంక్షోభాల సమయంలో రెండు అతిపెద్ద నష్టాలు ఉంటాయి. మొదటిది ఏమిటంటే, సరఫరా లభ్యత అంతగా ఉండదు. రెండోది ఏమిటంటే, మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. ఎందుకంటే ప్రపంచ దేశాల దగ్గర అంతపెద్దగా ఇంధన నిల్వలు ఉండవు. సప్లైలో ఏమాత్రం అనిశ్చితి ఏర్పడినా ముడి చమురు ధరలు పెరిగిపోతాయి. దీంతో రవాణా ఛార్జీలు పెరుగుతాయి. ఫలితంగా నిత్యావసరాల రేట్లు పెరుగుతాయి. ఈ అంశం జన జీవితాలపై భారాన్ని పెంచుతుంది" అని ఎంకే సురానా తెలిపారు.


### భారత్ చమురు నిల్వలు రెండు కేటగిరీలు

"భారతదేశ చమురు నిల్వలను రెండు కేటగిరీలుగా డివైడ్ చేయొచ్చు. మొదటి కేటగిరీ వ్యూహాత్మక (స్ట్రాటజిక్) నిల్వలు. రెండో కేటగిరీ కార్యాచరణ (ఆపరేషనల్) నిల్వలు. భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు కేవలం ఆరు రోజులకే సరిపోతాయి. కానీ కార్యాచరణ నిల్వలను దాదాపు 74 రోజుల వరకు వినియోగించుకోవచ్చు. ఈ రెండు కేటగిరీల చమురు కూడా ఆయిల్ రిఫైనరీల ట్యాంకులు, ఓడరేవుల వద్ద ఉంటుంది. ఈ నిల్వల వల్లే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు పెరిగినా, వెంటనే పెట్రోలు, డీజిల్ ధరలను భారత ప్రభుత్వం పెంచదు. అంటే ఇంధన ధరల పెరుగుదలను అడ్డుకునే అస్త్రంగా ఈ నిల్వలు పనికొస్తున్నాయి. ముడి చమురు కొరత కారణంగా వీటినీ వాడుకునే పరిస్థితి వస్తే, పెట్రోలు, డీజిల్ రేట్లు పెరుగుతాయి. వంట గ్యాస్ (ఎల్‌పీజీ)ను భారత చమురు కంపెనీలు ఇప్పటికే

మిగతా 4లో..

## త్వరలోనే ఇరాన్
# యుద్ధం ముగింపు

### పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్



**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో:**
పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడారు. వారిద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో కీలక అంశాలపై చర్చించారు. అమెరికా–ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రష్యా తెలిపింది.

### నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందన్న ట్రంప్

మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్లు లేవని, వారి క్షిపణులు చెల్లాచెదురుగా పడుతున్నాయని తెలిపారు. ఆసియాకప్‌లో పాల్గొన్న ఇరాన్ మహిళా ఫుట్‌బాల్ జట్టును స్వదేశానికి పంపవద్దని ఆస్ట్రేలియాను కోరారు. వారికి అక్కడే ఆశ్రయం కల్పించాలని సూచించారు. లేకుంటే అమెరికా వారిని చేరదీస్తుందని ట్రంప్ అన్నారు.

### ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్న ట్రంప్

ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎంపిక చేయడంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మొజ్తబా ఎంతకాలం పదవిలో కొనసాగుతారో తెలియదని, ఐతే ఆయన ఎంపిక సరైన నిర్ణయం కాదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. తన మనసులో మొజ్తబా ఖమేనీకి బదులుగా మరొకరు ఉన్నారని వివరించారు. అణు కార్యక్రమాలు, క్షిపణి పరీక్షలు ఆపాలన్న అమెరికా డిమాండ్‌ను అంగీకరించకుంటే మొజ్తబాను లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని ట్రంప్ తన సన్నిహితుల్తో అన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. అటు ఇరాన్ చమురు క్షేత్రాలను ఆధీనంలోకి తీసుకోవడం గురించి ఇప్పుడే మాట్లాడితే తొందరపాటు అవుతుందన్నారు.

### చమురు ఆంక్షలను తొలగించనున్నట్లు ట్రంప్ ప్రకటన

మరోవైపు ఇంధన ధరలు నియంత్రించే క్రమంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కొన్ని రకాల చమురు ఆంక్షలను తొలగించనున్నట్లు వెల్లడించారు. యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగకుండా, నిరంతర సరఫరా కొనసాగడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ వివరించారు. 'మేము కొన్ని దేశాలపై ఆంక్షలు విధించాం. పరిస్థితి సాధారణ స్థితికి వస్తే మేము ఆ ఆంక్షలు తొలగిస్తాం' అని చెప్పారు. అయితే, దీనికి సంబంధించి పూర్తి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

### భీకర దాడి చేస్తామని వార్నింగ్

ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే చమురు ట్యాంకర్లకు తమ నౌకాదళాలు, భాగస్వాములు కలిసి రక్షణ కల్పిస్తాయని ట్రంప్? పేర్కొన్నారు. సైనిక చర్య చేపడితే చమురు ధరలు పెరుగుతాయని తనకు ముందే తెలుసని, అయితే, ఇరాన్ అణు క్షిపణులు సమకూర్చుకోకూడదనే తాను ఈ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇక, చమురు సరఫరాను అడ్డుకునేందుకు ఇరాన్ ప్రయత్నిస్తే దానిపై భీకర దాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. 'ఇరాన్ ప్రభుత్వం ప్రపంచాన్ని ఇబ్బందిపెట్టేందుకు చమురు రవాణాను అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్ని నేను అస్సలు సహించను. ఒకవేళ వారు అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు' అని ట్రంప్ వెల్లడించారు. మరోవైపు ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం ముగింపు విషయంపై ట్రంప్ విరుద్ధ ప్రకటనలు చేశారు. యుద్ధం చివరిదశకు చేరుకుందని, అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఈ సైనిక చర్య చాలావరకు పూర్తయ్యిందని చెప్పారు. కానీ, కొన్ని గంటల తర్వాత జరిగిన మరో కార్యక్రమంలో ఇదే విషయంపై ట్రంప్ మరోరకంగా స్పందించారు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా అన్నివిధాలా గెలించిందని, కానీ ఇంకా తగినంత గెలవలేదని చెప్పుకొచ్చారు. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు యుద్ధం కొనసాగుతోందని స్పష్టం చేశారు.

## చమురు శుద్ధి సంస్థలపై
# అత్యవసర వస్తువుల చట్టం

### కృత్రిమ కొరత సృష్టించకుండా కేంద్రం నిర్ణయం

**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, దేశంలో సహజ వాయువు సరఫరాకు ఆటంకం కలగకుండా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్-ఎస్మాను అమలులోకి తెచ్చింది. 1968లో ఈ చట్టాన్ని రూపొందించారు. ప్రజల దైనందిన జీవితానికి అవసరమైన అత్యవసర సేవల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడటం ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. ఈ చట్టం అమలులో ఉన్నప్పుడు సంబంధిత రంగాల కార్మికులు సమ్మెలు చేయడానికి వీలుండదు. సేవలకు విఘాతం కలిగించే వారిని వారెంట్ లేకుండానే అరెస్ట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. రవాణా, ఆరోగ్యం, విద్యుత్, ఇంధన సరఫరా వంటివి ఎస్మాలో ప్రాథమికంగా ఉంటాయి.

ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులు భారత్‌పై ప్రభావం చూపకుండా ప్రభుత్వం ఎస్మా ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. భారత్‌లో సుమారు 33.8 కోట్ల మంది LPG వినియోగదారులు ఉన్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినా లేదా సరఫరా తగ్గినా, దేశీయంగా ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్మా వల్ల గ్యాస్ సిలిండర్ల డెలివరీలో లేదా పెట్రోల్ బంకుల్లో ఇంధన లభ్యతలో ఎటువంటి జాప్యం ఉండదు. సరఫరా గొలుసు సజావుగా సాగడం వల్ల ధరలు అకస్మాత్తుగా పెరగకుండా అడ్డుకోవచ్చు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య యుద్ధం కారణంగా తలెత్తే అనిశ్చితిని ఎదుర్కోవడానికి ఒక రక్షణ కవచం వంటిదని నిపుణులు చెబుతున్నారు.



## ప్రిస్క్రిప్షన్ ఉంటేనే గడ్డి మందు విక్రయం

2లో..

## వడదెబ్బ తగిలి చనిపోతే..
# రూ.4 లక్షల పరిహారం

**టి మీడియా, మార్చి 10, హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణలో ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పుడే ఎండాకాలం మొదలవ్వడంతో భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు. ఉదయం 10 గంటలకే మొదలవుతున్న భానుడి భగభగలు.. సాయంత్రం వరకు కొనసాగుతున్నాయి. దీంతో బయటకు రావాలంటేనే జనం ఆలోచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపించడం లేదు. పగటిపూట ఉష్ణోగ్రతలు గత కొద్దిరోజులుగా పెరుగుతుండగా... రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అలర్ట్ జారీ చేసింది. మార్చి చివరి నాటికి ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఎండ తీవ్రతతో పాటు ఉక్కబోతతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

### ప్రభుత్వం నుంచి రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా

ఇక వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. వడదెబ్బ బారిన పడి మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకొచ్చింది. గతంలో బాధిత కుటుంబాలకు రూ.50 వేల సాయం అందించేవారు. అయితే ఇప్పుడు ఆ పరిమితిని భారీగా పెంచారు. ఇక నుంచి వడదెబ్బ బారిన పడి ఎవరైనా మరణిస్తే.. వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం అందించనుంది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా కీలక ప్రకటన విడుదల చేసింది. ప్రతీ మండలంలో వడదెబ్బ మరణాలను ధృవీకరించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో ఎమ్మార్వో, వైద్య అధికారి, ఎస్సై ఉంటారు. ఎవరైనా వడదెబ్బ కారణంతో మరణిస్తే ఈ కమిటీకి సమాచారం అందించాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్ ఆ కారణంతోనే బాధితుడు మరణించినట్లు డెత్ సర్టిఫికేట్

మిగతా 4లో..

# 13 మున్సిపల్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**టి మీడియా, మార్చి 10, అనంతపురం :**

పట్టణ ప్రణాళిక విభాగంలో జరుగుతున్న అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఏపీవ్యాప్తంగా 13 మున్సిపల్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందుకు సంబంధించి టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు చేసినట్లు తెలుస్తోంది. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు విస్తృతంగా ఏసీబీ ప్రత్యేక బృందాలు తనిఖీలను చేపట్టాయి. ఇందులో ప్రధానంగా పెండింగ్ దస్త్రాలు, అక్రమ అనుమతులపై ఏసీబీ అధికారుల ఆరా తీసినట్లు సమాచారం. అదే విధంగా అనధికార లేఔట్లు, నిబంధనలకు విరుద్ధంగా భవన అనుమతులపైనా విచారించారు. మున్సిపల్ కార్యాలయాల్లో రికార్డులు ఏసీబీ బృందాలు పరిశీలించాయి. గాజువాక జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలోనూ ఏసీబీ ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో జరుగుతున్న అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అంతేకాకుండా తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ సోదాలు జరుగుతున్నాయి.



**కొనసాగుతున్న తనిఖీలు**

విజయవాడ నగరపాలక సంస్థలో అవినీతి ఆరోపణలు, అక్రమ లావాదేవీల ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మరియు ఇంజనీరింగ్ విభాగాలపై దృష్టి సారించినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా ఆమోదం పొందిన బిల్డింగ్ ప్లాన్లు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అక్రమ కట్టడాలకు సంబంధించిన నోటీసుల ఫైళ్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, ఆన్‌లైన్ దరఖాస్తుల డేటాను ఏసీబీ బృందం తనిఖీ చేస్తోంది. ప్రస్తుతం ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాలు ముగిసిన అధికారికంగా ఏసీబీ వివరాలు వెల్లడించనుంది.

**అవినీతిపై అనేక ఆరోపణలు**

గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు సోదాలు నిర్వహిస్తున్నట్లు ఏసీబీ ఏఎస్పీ మహింద్ర మాత్రే తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిపై అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కీలకపత్రాలు, రికార్డులు పరిశీలించాల్సిన నేపథ్యంలో రెండు రోజుల పాటు ఈ సోదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిపై అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సాధారణ తనిఖీలను నిర్వహిస్తున్నాం. కీలకపత్రాలు, రికార్డులు పరిశీలించాల్సిన కారణంగా రెండు రోజుల పాటు ఈ సోదాలు జరిగే అవకాశం ఉంది. తనిఖీల అనంతరం దీనిపై మరింత సమాచారాన్ని తెలియజేస్తాం". – మహీంద్ర మాత్రే, ఏసీబీ ఏఎస్పీ

**బయటకు కదలనీయకుండా తనిఖీలు**

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని పలు ఫైళ్లను పరిశీలిస్తున్నారు. వారికి వచ్చిన సమాచారం మేరకు అనిశా అధికారులు కార్యాలయం గదులు మూసి సిబ్బందిని బయటకు పోనివ్వకుండా పరిశీలన చేస్తున్నారు. భవన నిర్మాణాలలో అవినీతి ఆరోపణలు ఎదురకొంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులుపై కొందరు గొప్యంగా సమాచారం ఇచ్చారు. లంచాలు తీసుకుని అనుమతులు ఇస్తున్నారని ఫిర్యాదులు వెళ్లాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులను బయటకు కదలనివ్వకుండా దస్త్రాలను తనిఖీలు చేస్తున్నారు.

**నగదును సీజ్ చేసిన అధికారులు**

ప్రకాశం జిల్లా ఒంగోలు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలుసుకొని టీపీఓ కార్యాలయ సిబ్బంది తమ వద్ద ఉన్న అదనపు డబ్బును కిటికీలనుంచి బయటకు విసిరివేసారు. ఇది గమనించిన ఏసీబీ అధికారులు ఆ నగదును సీజ్ చేశారు. టీపీఓ బాబూరావు, తన సిబ్బందిని తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలిస్తున్నారు. ఏసీబీ సీఐలు రమేశ్ బాబు, సురేశ్? బాబులు ఆధ్వర్యంలో ఈ తనిఖీలను నిర్వహించారు.

## మాజీ మంత్రి బిరేన్ సింగ్ ఎంగ్టి కన్నుమూత

- అసోం సీఎం సంతాపం


**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో :**

కాంగ్రెస్ వెటరన్ లీడర్, కేంద్ర మాజీ మంత్రి బిరేన్ సింగ్ ఎంగ్టి (81) కన్నుమూశారు. అసోం రాజధాని గుహవటిలో మంగళవారం ఉదయం స్థానిక ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారని కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. గతంలో తను ప్రాతినిధ్యం వహించిన పార్లమెంట్ నియోజకవర్గమైన దిఫులోని ఆయన నివాసంలో ఇటీవల బిరేన్ సింగ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు గుహవటి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బిరేన్ సింగ్ కన్నుమూశారు. ఆయన మృతదేహాన్ని సొంత నియోజకవర్గానికి తరలించారు. బిరేన్ సింగ్‌కు దాదాపు ఐదు దశాబ్దాలకుపైగా రాజకీయ అనుభవం ఉంది. ఆయన అసోంలని, కర్బి ఆంగ్లాంగ్ జిల్లా, దిఫు పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున ఆరుసార్లు ఎంపీగా గెలిచారు. 1971, 1977, 1984లో ఎంపీగా గెలవగా, ఆ తర్వాత 2004 నుంచి వరుసగా మూడుసార్లు.. అంటే 2004, 2009, 2014లో ఎంపీగా గెలిచారు. రాజీవ్ గాంధీ హయాంలో కేంద్ర మంత్రిగానూ పని చేశారు. కర్బి ఆంగ్లాంగ్ అటానమస్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గానూ సేవలందించారు. బిరేన్ సింగ్ మృతిపై అసోం సీఎం హిమంత బిశ్వశర్మ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.



దీర్ఘకాలికంగా బిరేన్ సింగ్ దిఫు ప్రాంతంలో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కాంగ్రెస్ అగ్రనేతలు కూడా బిరేన్ సింగ్ మృతిపై సంతాపం తెలిపారు. ఆయన మరణం అసోం రాజకీయాలకు, ఈ ప్రాంతానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ గౌరవ్ గొగోయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన చిన్నతనం అంతా బిరేన్ సింగ్ కుటుంబంతోనే గడిచిందని గుర్తు చేసుకున్నారు. పేరుకు ఎండాకాలం దోమలకి వర్షాకాలం

## బిడ్డను అమ్మేసిన తల్లి



**టి మీడియా, మార్చి 10 ,హవేలి ఘన్ పూర్ :**

మెదక్ జిల్లాలోని హవేలి ఘన్ పూర్ లో దారుణం చోటు చేసుకుంది. మద్యసేవించేందుకు డబ్బులు లేకపోవడంతో కన్నబిడ్డను అమ్మేసింది కసాయి తల్లి. వివరాల్లోకి వెళితే.. లింగసానిపల్లి తండాకు చెందిన మంజుల అనే మహిళకు గత నెల 10వ తేదీన మగ బిడ్డ పుట్టాడు. మంజుల గత కొన్నాళ్లుగా మహిపాల్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. వీరిద్దరికీ మద్యం అలవాటు ఉంది. మద్యానికి డబ్బులు లేకపోవడంతో, ప్రియుడు మహిపాల్‌తో కలిసి తన పసిబిడ్డను కామారెడ్డికి చెందిన ఒక దంపతులకు రూ. 1.70 లక్షలకు విక్రయించింది. బాలింతకు ఇవ్వాల్సిన గుడ్లు, పౌష్టికాహారం తీసుకోవడానికి ఎవరూ రాకపోవడంతో అనుమానం వచ్చిన అంగన్‌వాడీ టీచర్ మంజుల ఇంటికి వెళ్లి విచారించింది. దాంతో బిడ్డను అమ్మేసిన విషయం బయటపడింది. అంగన్‌వాడీ టీచర్ సమాచారంతో ఐసిడిఎస్ అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. పసిబిడ్డను స్వాధీనం చేసుకుని, తల్లిని, బిడ్డను మెదక్ లోని సఖీ కేంద్రానికి తరలించారు.

## ఉత్సవాలకు మాజీ మంత్రికి ఆహ్వానం

**టీ మీడియా ,మార్చి 10,పెబ్బేరు :**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని మహా భూపాల్ చెరువు సమీపాన నిర్మించిన మత్స్యకారుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి ఆలయంలో తేది 10- 03 నుంచి 12 -03 వరకు జరిగే ఉత్సవాలు గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలకు హాజరు కావాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మత్స్య సహకార సంఘం నాయకులు సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వానించిన వారు గోనెల సహదేవుడు, చింతకాయల భీముడు, కటికల బాలస్వామి ,గోనెల రఘు, చింతకాయల వెంకటేష్, మత్స్య కార సంఘం, సభ్యులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతి




**టి మీడియా, మార్చి 10 ,మంగళగిరి :**

ఏపీలోని మంగళగిరిలో విషాదం నెలకొంది. పీపీటీ ట్రైనింగ్‌లో భాగంగా నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో పాల్గొన్న ఓ హెడ్ కానిస్టేబుల్.. కాసేపటికే గుండెపోటుతో మృతిచెందాడు. మంగళగిరి ఆరో బెటాలియన్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. విజయవాడలోని రామవరప్పాడుకు చెందిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు పీపీటీ ట్రైనింగ్‌లో భాగంగా మంగళగిరి ఆరో బెటాలియన్‌కు వచ్చాడు. ఇక్కడ మంగళవారం నిర్వహించిన 3.2 కిలోమీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నాడు. అయితే రన్నింగ్ ప్రారంభించిన కొద్దిసేపటికే వెంకటేశ్వరరావు అస్వస్థతతకు గురయ్యాడు. ఛాతి పట్టుకుని మధ్యలోనే కుప్పకూలాడు. ఇది గమనించిన సిబ్బంది వెంటనే.. అతన్ని సమీపంలోని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ వెంకటేశ్వరరావును పరీక్షించిన వైద్యులు.. గుండెపోటుతో మరణించాడని ధ్రువీకరించారు. ఈ ఘటనతో మంగళగిరి బెటాలియన్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడు వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల పోలీసులు సంతాపం తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుణ్ణి పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా, మార్చి 10, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణానికి చెందిన రాగి.వేణు డి.సి.సి కార్యదర్శి అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం రాగివేణును పరామర్శించినారు. వైద్యులను రాగి వేణు ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం.పరంజ్యోతి, కాగితాల.లక్ష్మీనారాయణ, దేవర్ల.నరసింహ, ఆర్షద్, చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

## బహ్రెయిన్ నుంచి తెలుగు ప్రజల తరలింపు

**టి మీడియా, మార్చి 10,అమరావతి:**



బెహ్రెయిన్ లో చిక్కుకున్న 600 మంది తెలుగు ప్రజల() తరలింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి రోజు ఒక విమానంలో స్వదేశానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ఏపీ ప్రభుత్వ నిర్దేశంతో గల్ఫ్ ఎయిర్ సంస్థతో ఏపీ భవన్ అధికారులు సంప్రదింపులు చేపట్టారు. డీజీసీఏ, పౌరవిమానయాన శాఖ అధికారులతో చర్చించిన తర్వాత గల్ఫ్ ఎయిర్ సంస్థ విమాన సేవలు ప్రారంభించింది. గల్ఫ్ ఎయిర్ విమానం 58 మందిని కొచ్చి విమానాశ్రయానికి తీసుకురానుంది. రేపు 138 మందితో ముంబయికి మరో విమానం రానుంది. బెహ్రెయిన్ లో తెలుగు సంఘం, భారత రాయబార కార్యాలయం ద్వారా టికెట్లు కొనుగోలు ఏర్పాట్లు చేశారు. సౌదీలోని దమమ్ ఎయిర్ పోర్టు నుంచి విమానాలు నడిపేందుకు రంగం సిద్ధమైంది. పశ్చిమాసియాలో చిక్కుకున్న తెలుగువారికి సహాయం కోసం ఏపీ భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా తెలుగు వారిని ఏపీ భవన్ అధికారులు అప్రమత్తం చేశారు. గల్ఫ్, బెహ్రెయిన్ తెలుగు సంఘాల వారితో ఏపీ భవన్ అధికారులు జతచేస్తున్నారు.

## వృద్ధాశ్రమంను ప్రారంభించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 10,పెబ్బేరు:**



సోమవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆర్యన్ ఓల్టేజ్ హోం వృద్ధ ఆశ్రమంను ప్రారంభించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన వృద్ధులకు మెరుగైన వైద్య చికిత్స తో పాటు మంచి వసతి మంచి భోజనం అందించాలని ప్రేమా భావంతో చూడాలని ఆశ్రమ నిర్వాహకులకు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నందిమల్ల యాదయ్య ,మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ,ఎల్లారెడ్డి కృపాకర్ రెడ్డి ,ఎల్ల స్వామి, గట్టు రాజు ,రాజు నాయక్ ,అనిల్ ,చరణ్ ,మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడితో పెళ్లి ఒప్పుకోని అత్త

**టీ మీడియా, మార్చి 10 కర్నూలు:**



ఇద్దరిది వేరు వేరు కులాలు.. అయినా.. ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడ్డారు. ప్రాణానికి ప్రాణంగా ప్రేమించుకున్నారు.. పెద్దలు పెళ్లికి ఒప్పుకోకపోవడంతో.. పోలీసుల సమక్షంలో కులాంతర వివాహం చేసుకున్నారు. అయితే.. ప్రియుడి తల్లి, బంధువులు ఒప్పుకోకపోవడంతో.. యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు.. ఇది తెలుసుకుని యువతి ఆత్మహత్యకు పాల్పడింది.. కులాంతర వివాహం విషాధంగా మారిన ఘటన.. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలులో కలకలం రేపింది.. నిన్న పెద్దల సమక్షంలో జరిగిన వివాహాన్ని.. ప్రియుడి తల్లి, బంధువులు ఒప్పుకోక పోవడంతో మొదట యువకుడు అత్మహత్యయత్నం పాల్పడగా, యువతి ఉరేసుకొని అత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో యువతి మృతి చెందగా యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. ఈ సంఘటన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మహానందిలో సంచలనంగా మారింది..మహానంది మండలం ఈశ్వర్ నగర్ చెందిన శివప్రసాద్, స్వప్న గత మూడేళ్ళుగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరైన తాము ఇద్దరు కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. పెద్దలను ఎదిరించి వివాహం చేసుకోవాలని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. ఎందరు వద్దన్నా తాము వివాహం చేసుకుంటామని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో కొందరు పెద్ద మనుషుల సమక్షంలో యువతి, యువకులు పోలీస్ స్టేషన్ ఆవరణలో పెళ్లి చేసుకున్నారు. అయితే.. ఈ పెళ్లిని అబ్బాయి తల్లి లక్ష్మీదేవి ఒప్పుకోలేదు. దీంతో మనస్తాపం చెందిన యువకుడు ఇంట్లో అత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి.. ప్రియుడు అత్మహత్య చేసుకున్నాడనే మనస్తాంతో మహానంది శివారులోకి వెళ్ళి చెట్టుకు ఉరేసుకొని అత్మహత్యకు పాల్పడింది. ఇద్దరు కులాలు వేరు వేరు కావడం పెద్దలు ఒప్పుకోక పోవడంతో ఓ నిండు ప్రాణం బలైంది. ప్రస్తుతం శివప్రసాద్ నంద్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కానీ, యువతి అత్మహత్యపై యువతి తల్లి మరియమ్మ, ఆమె బంధవులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూన్నారు. మృతురాలు స్వప్నను యువకుడు శివప్రసాద్ బంధువులే చంపి చెట్టుకు ఉరేసి చంపారని అరోపిస్తున్నారు. స్వప్న మృతికి శివప్రసాద్ తల్లి, బంధువులె కారణం అంటూ ఆరోపిస్తున్నారు. యువతి స్వప్న మృతిపై తల్లి మరియమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన మహానంది పోలీసులు దర్యాప్తు చేస్తూన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## జాగృతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్

**టీ మీడియా, మార్చి 10,పెబ్బేరు :**



పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని జాగృతి విద్యాలయం ప్లే స్కూల్ నందు సోమవారం ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా విద్యార్థులు తాము తయారు చేసుకొచ్చిన ఫుడ్ ఐటమ్స్ ని ప్రజెంట్ చేయడం జరిగింది వీటిలో ఆరోగ్యానికి హానికరం లేని అలాగే ప్రోటీన్స్ గల ఫుడ్ ఐటమ్స్ తయారుచేసుకొచ్చిన విద్యార్థులు ప్రజెంట్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, ఏడవ వార్డు కౌన్సిలర్ శివసాయి ,టి ఆర్ ఎ ఎస్ ఎం ఎ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ వి చంద్రశేఖర్ ఆచారి, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ వి రామన్ గౌడ్ పాల్గొన్నారు .అని పాఠశాల కరస్పాండెంట్ గోవిందు ,ప్రిన్సిపల్ పుష్పవతి, తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## భూమి పూజ చేసిన చైర్మన్

**టీ మీడియా, మార్చి 10,పెబ్బేరు :**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్థానిక ఎనిమిదో వార్డులోని శారద జమ్మన్న కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మిథున్ రెడ్డి ,కౌన్సిలర్ శివప్రసాద్ రెడ్డి, మన్యం సాయిరెడ్డి ,మోతె రాములు, ముస్తాక్ ,తదితరులు పాల్గొన్నారు.




## తంగళ్లపల్లి మానేరు బ్రిడ్జిపై రైతుల ధర్నా

- కెనాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని

**టి మీడియా, మార్చి 10, తంగళ్ళపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం 11వ ప్యాకేజీ కింద ఎల్ ఎం -6, ఎల్ ఎం -4 కెనాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తంగళ్లపల్లి మండల రైతులు మంగళవారం ధర్నాచేపట్టారు. సిరిసిల్ల తంగళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జిపైధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాకు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, నాయకులు మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు. పోలీసులు ధర్నా చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడారు. తంగళ్లపల్లి 11వ ప్యాకేజీ రంగనాయక సాగర్ ద్వారా కెనాల్ నిర్మాణ పనులకు రూ. 3 కోట్లు నిధులు కేటాయించి పనులు చేపట్టకపోవడం పట్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రెడ్డబోయిన గోపి అన్నారు. తంగళ్లపల్లి మండలంలో సుమారు 15 గ్రామాలకు నీరందించే కెనాల్ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం కానీ.. స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ కానీ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ కెనాల్ నిర్మాణం ద్వారా పది వేల ఎకరాలకు సాగు నీరందుతుందని, అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. దీనిపై కెటిఆర్ కూడా మౌనం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనా కూడా భూసేకరణ పనులు చేపట్టలేదని విరుచుకుపడ్డారు. రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ నిర్లక్ష్యం చేయడంపై దుయ్యబట్టారు. కెనాల్ నిర్మాణం కోసం రైతులు దీక్షా చేస్తున్న పట్టించుకోవడం లేదని, రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.

## బాధితులకు అదే స్థలంలో పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**టీ మీడియా, మార్చి 10, వనపర్తి బ్యూరో :**



బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం భూదాన బాధితులకు అదే స్థలంలో పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ తో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ ౘ ధర్మసమాజ్ పార్టీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా" విశారదన్ మహరాజ్ చేపడుతున్న శాంతియుత నిరసన ధర్నా , ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని భగ్నం చేసి డాక్టర్ విశారదన్ మహారాజ్ ను అరెస్ట్, కిడ్నాప్ 12 గంటల పాటు నిర్బంధించి నందుకుగాను అలాగే ఖమ్మం వెలుగుమట్ల భూభాదితులకు న్యాయం జరిగేందుకుగాను వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ చిలక బాలరాజ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు ౘ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సూర్య ప్రకాష్ మహారాజ్, మన్యం, గట్టయ్య, శాంతన్న ఈశ్వర్, రవి, మధు గంధం నాగరాజు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా గోదావరి పుష్కరాలు


- మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం

**టి మీడియా, మార్చి 10,హైదరాబాద్:**

గోదావరి పుష్కరాలు–2027పై ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం మంగళవారం సచివాలయంలో పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన ప్రారంభమైంది. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీర ఆలయాల అభివృద్ధి, ప్రధాన ఆలయాలను అనుసంధానిస్తూ రోడ్లు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అత్యంత వైభవంగా పుష్కరాలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి భేటీకి అన్ని శాఖల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. ఈ సమావేశానికి మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. 2027లో తెలంగాణలో గోదావరి పుష్కరాలను నిర్వహించే అంశంపై పరిశీలించి నిర్ణయం తీసుకోవడానికి ఐదు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం శ్రీధర్ బాబు నేతృత్వంలో తొమ్మిది మంది సభ్యులతో కూడిన క్యాబినెట్ సబ్–కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఏడుగురు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తోపాటు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. గోదావరి నది పరిసర ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అవసరమైనప్పుడు ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు ఆహ్వానిస్తామని కూడా పేర్కొంది. రెవెన్యూ (దేవాదాయ) శాఖ ప్రధాన కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా ఉంటారు.

## రైతు కుమార్తె వివాహ వేడుకకు రాహుల్ గాంధీ

**టి మీడియా, మార్చి 10,చండీగఢ్:**



హర్యానాలోని సోనిపట్‌లోని మదీనా గ్రామంలో మంగళవారం జరిగిన రైతు కుమార్తె వివాహ వేడుకకు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. రాహుల్ గాంధీ మొదటిసారిగా 2023లో మదీనా గ్రామంలో ఒక ఆకస్మిక ఆగిన సమయంలో రైతు సంజయ్‌ను కలిశారు. అతనితో పాటు పొలాల్లో పనిచేస్తున్నప్పుడు రైతు కుటుంబాలు ఎదుర్కొంటున్న పోరాటాల కథలను విన్నారు. మంగళవారం ఉదయం గ్రామానికి చేరుకున్నాడు. కాంగ్రెస్ రోహ్‌తక్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా, ఇతర పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు.



## వడదెబ్బ తగిలి చనిపోతే.. రూ.4 లక్షల పరిహారం

ఇవ్వాల్సి ఉంటుంది.

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

ఇక కుటుంబసభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహిస్తారు. వడదెబ్బ కారణంతోనే చనిపోయినట్లు పోస్ట్‌మార్టం రిపోర్టులో తేలాల్సి ఉంటుంది. పోస్ట్‌మార్టంలో వడదెబ్బ వల్లే చనిపోయినట్లు తేలితే పరిహారం అందుతుంది. ఈ పోస్ట్‌మార్టం నివేదిక ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఆ తర్వాత ఎఫ్ఐఆర్ రిపోర్ట్, పోస్ట్‌మార్టం రిపోర్ట్, డెట్ సర్టిఫికేట్ అందించి స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత త్రిసభ్య కమిటీ ధృవీకరించి ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌కు పంపిస్తారు. వాళ్లు పరిశీలించి బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం అందిస్తారు. కాగా తెలంగాణలో ప్రతీ ఏడాది వడదెబ్బ మరణాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిని నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.కార్మికులపై కనికరం చూపండి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన ఆ కార్మికులపైనే పని భారం పడుతుంది



## జాగృతి విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్

**టీ మీడియా మార్చి 10పెబ్బేరు:**పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని జాగృతి విద్యాలయం ప్లే స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా విద్యార్థులు తాము తయారు చేసుకొచ్చిన ఫుడ్ ఐటమ్స్ ని ప్రజెంట్ చేయడం జరిగింది వీటిలో ఆరోగ్యానికి హానికరం లేని అలాగే ప్రోటీన్స్ గల ఫుడ్ ఐటమ్స్ తయారుచేసుకొచ్చిన విద్యార్థులు ప్రజెంట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఏడవ వార్డు కౌన్సిలర్ శివసాయి టి ఆర్ ఎ ఎస్ ఎం ఎ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ వి చంద్రశేఖర్ ఆచారి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శివకుమార్ పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ వి రామన్ గౌడ్ పాల్గొన్నారు అని పాఠశాల కరస్పాండెంట్ గోవిందు ప్రిన్సిపల్ పుష్పవతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.



## ఎంపీపై బురద చల్లడం మానుకోవాలి

**టీ మీడియా, మార్చ్ 10, ఆత్మకూరు :**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల గ్రామం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామాల మధ్య కృష్ణా నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయడంతో ఈ వ్యవహారంలో అనవసరంగా లోక్ సభ సభ్యురాలు డీకే అరుణ వ్యాఖ్యలను వక్రీకరించడానికి ఖండిస్తూ మంగళవారం సాయంత్రం ఆత్మకూర్ గాంధీ చౌక్ కూడలిలో భాజపా శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం మంత్రి వాకిటి శ్రీహరి గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్సభ సభ్యురాలు డీకే అరుణ్ పై బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆంజనేయులు బీజేవైఎం జిల్లా నాయకులు ఆనంద్ బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ పట్టణ అధ్యక్షులు మండల సూరి పట్టణ మండల నాయకులు ఎల్లన్న మనోహర్ గౌడ్,పుల్లరి రమేష్, సమ్మద్ విష్ణువర్ధన్ రెడ్డి, తిమ్మన్న బాలరాజు, ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా..?





నష్టానికి అమ్ముతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వాటిపై నష్టాల భారం మరింత పెరిగే ముప్పు ఉంది" అని ఐసీఆర్ఏ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కో గ్రూప్ హెడ్ ప్రశాంత్ వశిష్ట్ హెచ్చరించారు.

**ముడి చమురు సేకరణ నుంచి పంపింగ్ దాకా**

"ముడి చమురు, సహజ వాయువు పశ్చిమాసియా దేశాలు, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, రష్యాల నుంచి భారతదేశంలోని ఓడరేవులకు చేరుకుంటాయి. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా ఆయిల్ రిఫైనరీలకు వాటి సప్లై జరుగుతుంది. అనంతరం వాటిని ఆయిల్ రిఫైనరీలలో ప్రాసెస్ చేసి పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, విమాన ఇంధనంలుగా మారుస్తారు. తదుపరిగా దేశవ్యాప్తంగా ఉన్న డిపోలు, పెట్రోల్ పంపులకు పంపిణీ చేస్తారు. ఈవిధంగా సేకరణ నుంచి పంపింగ్ వరకు దాదాపు 45 నుంచి 60 రోజుల టైం పడుతుంది" అని ప్రశాంత్ వశిష్ట్ చెప్పారు.

**కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో భూగర్భంలో వ్యూహాత్మక నిల్వలు**

"భారతదేశం వద్దనున్న వ్యూహాత్మక చమురు నిల్వల విషయానికొస్తే, ఇవి పెట్రోలియం మంత్రిత్వ శాఖలోని చమురు కంపెనీల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పర్యవేక్షణలో ఉంటాయి. ఇందుకోసం సాధారణంగా 6 నుంచి 8 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును సిద్ధంగా ఉంచుతారు. వీటిని అత్యవసరాల్లో వినియోగిస్తారు. భద్రతా కారణాల దృష్ట్యా వ్యూహాత్మక చమురు నిల్వలను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలలో భూగర్భంలో దాచి ఉంచారు. ఇక కార్యాచరణ నిల్వలను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్? పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు కంపెనీలు నిర్వహిస్తాయి. ఇవి 50 నుంచి 60 రోజుల అవసరాలను తీర్చగలవు. సంక్షోభ సమయంలో జాతీయ చమురు సరఫరాకు మద్దతు ఇవ్వాలని ప్రైవేట్ శుద్ధి కర్మాగారాలను ప్రభుత్వం ఆదేశించొచ్చు" అని సీనియర్ ఇంధన రంగ నిపుణుడు సుధీర్ బిష్ట్ తెలిపారు.

దిద్దుబాటు చర్యలతోనే సంక్షోభాలను ఎదుర్కోవచ్చు

"భారత ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీలు ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురును కొంటున్నాయి. కానీ రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ లాంటి ప్రైవేట్ రిఫైనరీలు ఎక్కువగా రష్యా నుంచి చమురును కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనాల కొరతను భారత్ ఎదుర్కొంటుందని నేను భావించడం లేదు. అయితే ఎల్ఎన్‌జీ విభాగంలో భారత్ బలహీనంగా ఉంది. దాదాపు 60 శాతం ఎల్ఎన్‌జీని మనం ఒక్క ఖతర్ నుంచే సప్లై చేసుకుంటున్నాం. ఈవిషయంలోనూ వైవిధ్యాన్ని పాటిస్తే బాగుండేది. పశ్చిమాసియా సైనిక ఘర్షణ ముగిసే వరకు పైప్ లైన్ల ద్వారా ఎల్ఎన్‌జీ సప్లైకు అంతరాయం ఏర్పడొచ్చు. ఈ పరిస్థితి రాకూడదు అంటే, చమురు దిగుమతుల కోసం దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. షిప్పింగ్ లభ్యతను, ఆయిల్ రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచాలి. అత్యవసర పరిస్థితుల్లో వైటల్ లేదా ట్రాఫిగురా వంటి స్పాట్ మార్కెట్ల నుంచి ముడి చమురును కొనొచ్చు. అయితే అక్కడ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ యుద్ధం మూడు నెలల కంటే ఎక్కువ కొనసాగితే అది పెద్ద సమస్యలు ఎదురుకావచ్చు" అని ఇంధన రంగ నిపుణుడు సుధీర్ బిష్ట్ చెప్పారు.

చమురు రేట్ల పెరుగుదల కొనసాగితే అంతే సంగతి

"విదేశాల నుంచి దిగుమతి చేసుకునే చమురుపైనే భారతదేశం ఆధారపడటం వల్ల, సప్లైకు అవాంతరం కలిగినప్పుడల్లా ఇక్కడ ఇంధన ధరలు పెరుగుతాయి. ప్రస్తుతం ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. ఈ ధరలే ఎక్కువ కాలం పాటు కొనసాగితే, చమురు మార్కెటింగ్ కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులపైకి బదిలీ చేస్తాయి. అంటే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుతాయి. దీనివల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. రవాణా ఖర్చులు పెరిగితే, నిత్యావసరాల రేట్లు కూడా పెరుగుతాయి" అని ఆర్థికవేత్త శరద్ కోహ్లీ విశ్లేషించారు.

**చమురు, సహజ వాయువు రంగానికి భారత్ ప్రాధాన్యత పెంచాలి**

"ఇకనైనా చమురు, సహజ వాయువు రంగానికి జాతీయ స్థాయి ప్రాధాన్యతను భారత ప్రభుత్వం ఇవ్వాలి. చమురు, గ్యాస్ అన్వేషణ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలి. దేశం ఇంధన స్వాతంత్ర్యం వైపు పయనించాలంటే చమురు, గ్యాస్ రంగానికి స్వేచ్ఛ ఇవ్వాలి. తగినన్ని అవకాశాలు, ప్రోత్సాహకాలను కల్పించాలి. అలాంటప్పుడే అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావం భారత ఇంధన మార్కెట్‌పై పడదు" అని ఆర్థిక నిపుణుడు అనిల్ అగర్వాల్ తెలిపారు.

## లెబనాన్‌పై... విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



## అమెరికాతో చర్చల ప్రసక్తే లేదన్న ఇరాన్

**టి మీడియా, మార్చి 10,ఢిల్లీ బ్యూరో :**

పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాకు చెందిన అల్ క్వార్డ్ అల్ హసన్ అసోసియేషన్ ఆస్తులు, ఆయుధ నిల్వ సౌకర్యాలపై వైమానిక దాడులు చేపట్టింది. హెజ్‌బొల్లా సైనిక సామర్థ్యాలను మరింత దెబ్బతియడానికి ఈ దాడులను ఐడీఎఫ్ చేసింది. ఈ మేరకు ఐడీఎఫ్ ఎక్స్ పోస్టులో పేర్కొంది.

**బీరూట్‌లో ఐదుగురు హతం**

అలాగే లెబనాన్ రాజధాని బీరూట్‌లో కచ్చితమైన దాడులు జరిపినట్లు మరో ఎక్స్ పోస్టులో ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడుల్లో లెబనాన్ కార్ప్స్‌లోని ఐదుగురు సీనియర్ కమాండర్లను హతమార్చినట్లు తెలిపింది. "లెబనాన్ కార్ప్స్ కమాండర్ దావూద్ అలీ జాదే, లెబనాన్‌లోని ఇరాన్ కుద్‌ఫోర్స్ శాఖలకు నిధులను బదిలీ చేసే మాజిద్ హసిని, లెబనాన్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ సెక్టార్ కమాండర్ అలీ రెజా అజార్, లెబనాన్ కార్ప్స్‌లో ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ హసన్ అహ్మద్‌ను హతమార్చాం. " అని పోస్టు చేసింది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక కార్యాలయ కొత్త అధిపతి అబు అల్ ఖాసిం బాబాయాన్‌ను కూడా హతమార్చినట్లు మరో పోస్టులో ఐడీఎఫ్ తెలిపింది. ఆపరేషన్ రోరింగ్ లయన్‌లో భాగంగా ఈ మెరుపు దాడి జరిగిందని పేర్కొంది.



**బాలిస్టిక్ క్షిపణిని కుల్చేసిన సౌదీ అరేబియా**

మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలోనూ యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సౌదీ ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం వైపు ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డగించి నాశనం చేశామని సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. దేశ రాజధాని నగరం రియాద్‌లో ప్రయోగించిన రెండు డ్రోన్‌లను తమ దళాలు కూల్చివేసినట్లు పేర్కొన్నారు.

**అమెరికాతో చర్చలకు ఇరాన్ నో!**

ఇజ్రాయెల్– అమెరికాతో సైనిక ఘర్షణ వేళ ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌తో దౌత్య చర్చలలో తిరిగి పాల్గొనే అవకాశాన్ని తోసిపుచ్చారు. అమెరికాతో చర్చలు జరపడం అనే ప్రశ్న మరోసారి తలెత్తుతుందని తాను అనుకోవట్లేదని తెలిపారు. ఎందుకంటే అమెరికాతో చర్చలు తమకు చేదు అనుభవాన్ని మిగిల్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.టెహ్రాన్ శత్రువులను ఎదుర్కోవడానికి నిమగ్నమై ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి స్పష్టం చేశారు. "మేము గతేడాది జూన్‌లో అమెరికాతో చర్చలు జరిపాం. చర్చల మధ్యలో అమెరికా మాపై దాడి చేసింది. ఈ ఏడాది మళ్లీ చర్చలు ప్రారంభించాం. మాపై దాడి చేయాలనే ఉద్దేశ్యం లేదని వారు మాకు హామీ ఇచ్చారు. ఇరాన్‌తో అణు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుంటామని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొంటామని అన్నారు. దౌత్యపరమైన పురోగతి లభించేటప్పటికే ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులకు దిగాయి. కాబట్టి అమెరికాతో చర్చలు ఇకపై మా అజెండాలో లేవు. " అని సయ్యద్ అబ్బాస్ స్పష్టం చేశారు.ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మోజ్తాబా ఖమేనీ ఎంపిక కావడంపైనా సయ్యద్ అబ్బాస్ స్పందించారు. ఈ నియామకాన్ని ఒక రకమైన స్థిరత్వానికి సంకేతంగా అభివర్ణించారు. కొత్త నాయకుడి నిర్దిష్ట విధాన వైఖరి సకాలంలో వెల్లడిస్తారని తెలిపారు. ఈ యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ విఫలమయ్యాయని అన్నారు.

# తుది దశకు చేరుకున్న రాష్ట్ర బడ్జెట్ కసరత్తు

## ఈసారి పద్దు రూ.3.20 లక్షల కోట్లకు పైనే

**టి మీడియా, మార్చి 10, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర బడ్జెట్ కసరత్తు తుదిదశకు చేరుకుంటోంది. సన్నాహక సమావేశాలు పూర్తి కానున్నాయి. అన్ని శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఆదాయ, వ్యయాలను బేరీజు వేసుకొని పద్దులు ఖరారు చేయనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ.3 లక్షల 4 వేల కోట్లకు పైగా ఉండగా, రానున్న బడ్జెట్ రూ.3.20 లక్షల కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా.

**16న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం**

2026–27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక బడ్జెట్ వచ్చే వారం ఉభయ సభల ముందుకు రానుంది. ఈ నెల 16వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, 20వ తేదీన రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్ర వార్షిక ప్రణాళిక తయారీ కోసం కసరత్తు చాలా రోజులుగా కొనసాగుతోంది. అన్ని శాఖల నుంచి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందాయి. కొన్ని శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మిగిలిన



శాఖలకు సంబంధించిన సన్నాహక సమావేశాలను ఇవాళ పూర్తి చేయనున్నారు.

**నేటితో సన్నాహక సమావేశాలు పూర్తి**

తొమ్మిది మంది మంత్రులకు సంబంధించిన శాఖలతో పాటు ముఖ్యమంత్రి వద్ద ఉన్న పురపాలక, విద్య, హోం శాఖల ప్రతిపాదనలపై ఇవాళ సచివాలయంలో సమీక్ష నిర్వహించనున్నారు. సంబంధిత మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమావేశం అవుతారు. ఆయా శాఖల అవసరాలు, ఇప్పటికే అందించిన ప్రతిపాదనలు, సంబంధిత అంశాలపై పూర్తిస్థాయిలో సమీక్షించి ప్రతిపాదనలు ఓ కొలిక్కి తీసుకొస్తారు. నేటితో సన్నాహక సమావేశాలు పూర్తి చేసుకుని తదుపరి ప్రక్రియపై ఆర్థిక శాఖ కసరత్తు చేయనుంది. అన్ని శాఖల ప్రతిపాదనలను క్రోడీకరించి, వచ్చే ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ఆదాయ, వ్యయాలను బేరీజు వేసుకొని బడ్జెట్ పద్దులకు తుదిరూపు ఇస్తారు.

**బడ్జెట్ రూ.3.20 లక్షల కోట్లకుపైనే**

2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పద్దు రూ.3,04,865 కోట్లు ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి నెలాఖరు వరకు పది నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,93,313 కోట్ల వ్యయం చేసింది. మిగిలిన రెండు నెలల్లో చేసే వ్యయం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని బడ్జెట్ అంచనాలను సవరించనున్నారు. సవరించిన బడ్జెట్ ఆధారంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి పన్నులు, ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయం, కేంద్ర నిధులు, అప్పులు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని 2026–27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పద్దు ఖరారు చేస్తారు. రానున్న బడ్జెట్ పద్దు రూ.3.20 లక్షల నుంచి రూ.3.30 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. ఆర్థిక శాఖ కసరత్తు మొత్తం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని అంశాలను పరిశీలించి బడ్జెట్‌కు తుది రూపు ఇస్తారు. సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేస్తారని సమాచారం.

**మార్చి 22 నుంచి బడ్జెట్?పై చర్చ**

రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్? సమావేశాలకు రంగం సిద్ధమైంది. మార్చి 16వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఫిబ్రవరి 23న జరిగిన కేబినెట్? సమావేశంలో చర్చించారు. మార్చి 16న తొలిరోజు గవర్నర్? ప్రసంగం ఉంటుంది. మార్చి 17, 18 తేదీల్లో గవర్నర్? ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతారు. మార్చి 19న ఉగాది ఉండటంతో 20వ తేదీ సభలో బడ్జెట్? ప్రవేశపెడతారు. ఆ మరుసటి రోజు సభ్యులకు (21వ తేదీన) సెలవు ఇచ్చి, మళ్లీ 22 నుంచి బడ్జెట్?పై చర్చ ప్రారంభం కానుంది. మార్చి 30 వరకు అసెంబ్లీ నిర్వహించేలా మంత్రిమండలిలో చర్చ జరిగింది.